క్లుప్తంగా

నేడు మంత్రి జోగి రమేష్ పర్యటన

బంటుమిల్లి: రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బుధవారం మండలంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీపీ వి. చినబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం. రాజబాబు మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఉదయం బంటుమిల్లి -1 సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఓటీఎస్ పథకం లబ్ధిదారులకు పట్టాలను అందిస్తారన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సర్వసభ్య సమావేశంలో పాల్గొంటారని చెప్పారు. మత్స్యశాఖ మంజూరు చేసిన ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు అందజేస్తారని వివరించారు.

గ్రంథాలయ నిర్వహణ భేష్
జేసీ అపరాజితసింగ్



మచిలీపట్నంటౌన్: పోర్టు రోడ్డులోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని జాయింట్ కలెక్టర్, గ్రంథాలయ సెస్ రివ్యూ కమిటీ చైర్మన్ అపరాజితసింగ్ మంగళవారం పరిశీలించారు. గ్రంథాలయంలో ఉన్న పలు పుస్తకాలను, కంప్యూటర్ విభాగాన్ని పరిశీలించి గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి. రవికుమార్‌కు పలు సూచనలు చేశారు. గ్రంథాలయ నిర్వహణ తీరు బాగుందని రవికుమార్, సిబ్బందిని ఆమె అభినందించారు. ఈ సందర్భంగా జేసీ అపరాజితసింగ్‌ను రవికుమార్, సిబ్బంది సత్కరించారు. గ్రంథాలయ సంస్థ సిబ్బంది వి. విజయ కుమార్, ఇంటి వీరవెంకట రామారావు, కేంద్ర గ్రంథాలయ డెప్యూటీ లైబ్రేరియన్ ఎంవీడీటీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ

గూడూరు: గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాలు బుధవారం నిర్వహిస్తామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమంచి కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గండ్రం, ముక్కొల్లు, కలపటం గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ బుధవారం సాయంత్రం విగ్రహాలను ఆవిష్కరిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా మండలంలోని ఆకుమర్రు గ్రామం నుంచి భారీ బైక్ ర్యాలీ జరుగుతుందన్నారు.

ఆర్థిక సాయం అందజేత



పెడన: పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామానికి చెందిన క్యాన్సర్ బాధితుడు నిల్లా నాగేంద్రంకు పెడన కర్ణోద్భవ సేవా సంఘం వీరభద్రపురానికి చెందిన వారు రూ.22,500లను మంగళవారం అందజేశారు. అలాగే శ్రీశైలం నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు పొన్న మల్లికార్జునరావు దగ్గులూరు సర్పంచు విశ్వనాథుల కనకభద్రం చేతుల మీదుగా రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో కర్ణోద్భవ సేవా సంఘం అధ్యక్షులు శల శ్యామలరావు, వాసా సాంబశివరావు, సమతం సత్యనారాయణ, తమా దుర్గారావు, వాసా గంగాధరరావు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సాయం



మచిలీపట్నంటౌన్: 38వ డివిజన్ గొడుగుపేటకు చెందిన మామిడి లక్ష్మీనారాయణ వరప్రసాద్ ఇటీవల మృతి చెందాడు. వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన మట్టి ఖర్చులు రూ. 10వేలను వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జి శ్రీకాకోళపు నరసింహగుప్తా మృతుడి కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్ పూజల రామకృష్ణ, యువజన సంఘం అధ్యక్షుడు పల్లంపాటి రవితేజ, వలంటీర్ పెండ్యాల నాగమణి పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ పక్క మార్గాన్ని పరిశీలించిన ఆర్డీఓ

పెడన: 20వ వార్డు రైల్వే ట్రాక్ మార్గాన్ని మచిలీపట్నం ఆర్డీఓ ఐ. కిషోర్ మంగళవారం పరిశీలించారు. స్థానికులు మాట్లాడుతూ గూడూరు రోడ్డు రైల్వే గేట్ పక్క నుంచి తమకు మార్గం ఉండేదని, ప్రస్తుతం డబ్లింగ్ పనులతో రోడ్డు లేకుండా పోయిందని చెప్పారు. సొంత స్థలంలో ఇల్లు కట్టుకున్నారని, అటుగా మార్గం లేదని, రైల్వే స్థలాన్ని అతిక్రమించకూడదని ఆర్డీఓ వారికి వివరించారు. కుడివైపు సిమెంటు రోడ్డు ఉందని, దానికి అనుసంధానంగా మీ ఇళ్ల ముందు కొంత స్థలాన్ని మున్సిపాలిటీ వారికి లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే సిమెంటు రోడ్డు వేస్తారని, అందుకు అందరూ సుముఖత వ్యక్తం చేస్తే మీ అందరికి బాగుంటుందని వివరించారు. స్థానికులు అంగీకరించడంతో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. పెడన తహసీల్దార్ పి. మధుసూదనరావు, మండల సర్వేయర్ టి. కృష్ణ, వీఆర్వోలు పాల్గొన్నారు.

గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి, కడవకొల్లు తదితరులు



పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జేసీ అపరాజితసింగ్, పేర్ని కిట్టు

అవనిగడ్డ: అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతీరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే సింహాద్రి, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ సమాజంలో ఉన్న అంతరాలను తొలగించేందుకు పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. మహిళలు చదువుకోవడం అపచారంగా భావించిన ఆరోజుల్లో తన భార్య సావిత్రీభాయి పూలేకి చదువు చెప్పి ఆమె ద్వారా ఎంతోమంది మహిళలకు ఆయన విద్య నేర్పించేలా చేశారన్నారు. సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను తొలగించేందుకు, సమాన హక్కుల కల్పనకు జ్యోతిరావు పూలే పోరాడాడని కొనియాడారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చు ఉమా, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్‌బాషా నాయకులు పాల్గొన్నారు.

మోపిదేవి మండలంలో..

మోపిదేవి: వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మోపిదేవి ప్రధాన సెంటర్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మోపిదేవి గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. వీర రవి మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మిన పూలే బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మోపిదేవి గురుకుల పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన నిర్వహించారని చెప్పారు. కోసూరువారిపాలెం సచివాలయం వద్ద సర్పంచ్ కోసూరు అనూష పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రావివారిపాలెం గ్రంథాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ నందిగం మేరీరాణి, మండల సచివాలయాల కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరావు, నందిగం అభిషేకరావు, కోసూరు రామాంజనేయులు, గ్రంథాలయ అధికారి సుధీర్‌బాబు పాల్గొన్నారు.

పూలే జీవితం యువతకు ఆదర్శం



కోడూరులో నివాళులర్పిస్తున్న బీసీ సేన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు

కోడూరు: సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే యువతకు ఆదర్శమని బీసీ సేన జిల్లా అధ్యక్షుడు తిరుపతి శ్రీనివాసరావు అన్నారు. పూలే జయంతి కార్యక్రమం మంగళవారం బీసీసేన ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన సెంటర్‌లో జరిగింది. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్దన, బీసీ సేన మండలాధ్యక్షుడు కొండవీటి సురేష్, నియోజకవర్గ అధ్యక్షుడు లంకే యుగంధర్, సర్పంచులు కొప్పనాతి శేషబాబు, కనగాల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు గూడూరు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గూడూరులోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, నాయకులు గొరిపర్తి రవికుమార్, తలుపుల వెంకట కృష్ణారావు, జక్కా ధర్మారాయుడు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు లింగం సులోచనారాణి, ఎండీ కరీముల్లా, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో..

బంటుమిల్లి: బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్‌లో పూలే చిత్రపటానికి ఎంపీపీ వి. చినబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను ఎంపీపీ కొనియాడారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం. రాజబాబు, ఉపాధ్యక్షుడు ఓ. చిన్నారిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి. బాబూరావు, సర్పంచ్ బొర్రా రమేష్, నాయకులు కొండ, నాగబాబు, మురళి పాల్గొన్నారు.

పెడనలో..



పెడనలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాణి, నాయకులు

పెడన: గూడూరు రోడ్డులోని పెడన నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ బండారు మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బళ్ల జ్యోత్స్నరాణి, కౌన్సిలర్లు, నాయకులు మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడారు. కౌన్సిలర్ గంగయ్య, యర్రా టార్జన్, బళ్ల సాంబశివరావు, వన్నెంరెడ్డి మహంకాళరావు, వాసు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శివాంజనేయ స్టడీ సెంటర్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పి. లక్ష్మీనారాయణ, ఎం. వెంకట్రావు, బి. పాపారావు, లక్ష్మణ్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే

కోనేరుసెంటర్: బడుగుల ఆశాజ్యోతి పూలే అని వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ జోనల్ ఇన్‌చార్జి షేక్ సలార్‌దాదా అన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పూలే సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, వైఎస్సార్ సీపీ బందరు నియోజకవర్గ కన్వీనర్ చిటికెన నాగేశ్వరరావు, కార్పొరేటర్లు మాడపాటి వెంకటేశ్వరరావు, బేతపూడి రవి, జోగి చిరంజీవి, పల్లపోతు సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకుడు ఎగ్గోని గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పూలే సేవలు నిరుపమానం

కోనేరుసెంటర్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే సేవలు నిరుపమానమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె. రామమోహనరావు అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎం. రామిరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

బడుగుల ఆరాధ్యుడు పూలే

మచిలీపట్నంటౌన్: బడుగు, బలహీనవర్గాల ఆరాధ్యుడు జ్యోతిరావు పూలే అని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. స్థానిక వలందపాలెంలోని పూలే విగ్రహానికి కార్పొరేటర్ శీలం భారతితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

జేసీ అపరాజితసింగ్ నివాళి

నగరంలోని వలందపాలెం వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంక: ఏపీ సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక మత్స్యకార భవనం వద్ద పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు, ఎంపీటీసీ సభ్యుడు లంకె శ్రీనివాసప్రసాద్, బీసీ నాయకులు పాల్గొన్నారు. పార్కు సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం జిల్లా బీసీ సేన, మాల మహానాడు ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు.

చల్లపల్లి: స్థానిక సీఆర్ వికాస కేంద్రంలో పూలే చిత్రపటానికి అంబేద్కరిస్ట్ దాసి సీతారామరాజు, ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కె.మణి ప్రభాకరరావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర పాల్గొన్నారు.

స్త్రీ విద్యకు తోడ్పాటును అందించిన మహనీయుడు



నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

చిలకలపూడి(మచిలీపట్నం): స్త్రీ విద్యకు తోడ్పాటును అందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని మచిలీపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్ వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో మహిళలంతా ఉన్నత విద్యను అభ్యసించాలని పోరాటం చేశారన్నారు. పూలే ఆశయాలతో యువత ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చీలి ముసలయ్య, న్యాయవాదులు మాదివాడ నరసింహారావు, మట్టా వెంకట సుబ్బారావు, తుంగల హరిబాబు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కల్యాణ మండపంలో అన్నసమారాధన



పోలీసు కుటుంబాలకు వడ్డిస్తున్న జిల్లా ఎస్పీ పి. జాషువా

కోనేరుసెంటర్: శ్రీరామ నవమిని పురస్కరించుకుని పోలీసు కల్యాణ మండపంలో మంగళవారం పోలీసు కుటుంబాలకు అన్నసమారాధన నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జాషువా స్వయంగా వడ్డించారు. పోలీసు కుటుంబాలతో కలిసి ఎస్పీ భోజనం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పోలీసు శాఖ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. పోలీసు కుటుంబాలు కుల, మతాలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. జిల్లా అడిషనల్ ఎస్పీ ఎన్. వెంకట రామాంజనేయులు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

కోపల్లె సేవలు మరువరానివి

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నంలో ఆంధ్ర జాతీయ కళాశాలను నెలకొల్పి స్వదేశీ విద్యను అందించేందుకు కృషి చేసిన కోపల్లె హనుమంతరావు పంతులు సేవలు మరువరానివని ఆయన మనుమడు, ఆంధ్ర జాతీయ విద్యా పరిషత్ చైర్మన్ కోపల్లె హనుమంతరావు అన్నారు. హనుమంతరావు పంతులు జయంతి కార్యక్రమం మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. హనుమంతరావు మాట్లాడుతూ మచిలీపట్నం ప్రాంత ప్రజలకు విద్యను చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో కళాశాలను స్థాపించారని వివరించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ రాజమండ్రి ఆర్‌జేసీ ఎంవీ సురేష్‌బాబు, విద్యా పరిషత్ అసిస్టెంట్ కమిషనర్ లీలాకుమార్, కళాశాల కరస్పాండెంట్ పీజె కుటుంబరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా జేఈఈ మెయిన్స్ పరీక్ష



పెడన: మండలంలోని నందమూరు శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నుంచి ప్రారంభమైన జేఈఈ మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ బీఆర్ఎస్ రెడ్డి తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షకు 112 మందికి 106 మంది, మధ్యాహ్నం నుంచి జరిగిన పరీక్షకు 112 మందికి 109 మంది హాజరయ్యారని తెలిపారు. టెస్ట్ సెంటర్ ఆడ్మిన్ పి. అశోక్‌కుమార్ తదితరులు పర్యవేక్షించారు.

ఇంటింటా అపూర్వ ఆదరణ



కోడూరులో కరపత్రాలు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, కన్వీనర్లు



బందరు 36వ డివిజన్‌లో కరపత్రాలు అందజేస్తున్న కార్పొరేటర్ రాంప్రసాద్, నాయకులు

కోడూరు: 'జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమానికి ఇంటింటా అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఐదో రోజు మంగళవారం మండలంలోని నరసింహపురం, రామకృష్ణాపురం, కోడూరు, ఉల్లిపాలెం, లింగారెడ్డిపాలెం, వి.కొత్తపాలెం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నేతలు స్థానిక సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కుటుంబ సభ్యుల అనుమతితో ఇంటి గోడపై స్టిక్కర్‌ను అంటించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తమకు అనేక విధాలుగా లబ్ధి చేకూరిందని, మళ్లీ జగనన్నే సీఎం అవుతారని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జగనమోహన్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా ఫోన్ నుంచి మిస్డ్‌కాల్ ఇచ్చారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, మండల కన్వీనర్ పరిశె మాధవరావు, సచివాలయాల మండల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, పార్టీ జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీర వెంకటనారాయణరావు, ఎంపీటీసీ బడే గంగాధర రావు, తిమ్మన నాంచారయ్య, ఎస్సీ సెల్ కన్వీనర్ మెన్నా ప్రసాద్, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు చిట్టిప్రోలు బ్రహ్మారావు, కటకం కుటుంబరావు, గ్రామ కన్వీనర్ చిట్టిప్రోలు విజయభాస్కరరావు పాల్గొన్నారు.

- మోపిదేవి: మండలంలోని పలు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులతో పాటు గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటా తిరిగి లబ్ధిదారులకు అందిన సంక్షేమ పథకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి అంగీకారంతో ఇంటి గోడలకు, సెల్‌ఫోన్‌లపై స్టిక్కర్లను అంటించారు. రావివారిపాలెం, బోడగుంట, కోసూరువారిపాలెం, కొక్కిలిగడ్డ తదితర గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు.
- మచిలీపట్నంటౌన్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మంగళవారం మచిలీపట్నంలోని 50 డివిజన్లలో ఉత్సాహంగా సాగింది. ఆయా డివిజన్లలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరించారు. గత టీడీపీ పాలకుల కంటే జగన్ పాలనే బాగుందంటూ ప్రజలు కితాబిచ్చారు. జగన్‌లాంటి మనసున్న ముఖ్యమంత్రి ఉండబట్టే మా కష్టాలు తీరాయని స్థానికులు పేర్కొన్నారు. మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పారు. కార్యక్రమాల్లో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత థామస్ నోబుల్, లంకా సూరిబాబు, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్లు చిటికిన నాగేశ్వరరావు, శీలం బాబ్జి, గూడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న ఉపాధి పనులు

మోపిదేవి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు ఊపందుకున్నాయి. పంచాయతీల పరిధితో ఆయా గ్రామ సర్పంచ్‌లు టెంకాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఉత్తర చిరువోలులంకలో సర్పంచ్ చింతా శ్రీనివాసరావు, కోసూరువారిపాలెంలో సర్పంచ్ కోసూరు అనూష, మోపిదేవి లంకలో సర్పంచ్ మోర్ల జ్యోత్స్న, వెంకటాపురంలో సర్పంచ్ తుమ్మా సోములమ్మ మంగళవారం ఉపాధి పనులు ప్రారంభించారు. ఎస్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ హరిబాబు నాయక్, ఎఫ్ఏలు, ఎంపీటీసీ సభ్యులు, మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు

మచిలీపట్నంటౌన్: నగరంలోని 22వ డివిజన్ దేవునితోట మునిసిపల్ ప్రైమరీ స్కూల్ వద్ద మంగళవారం యానాది చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యురాలు అంజలి చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు మందులు, సిరప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ ఏకశిరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ డివిజన్ కన్వీనర్ భాస్కరరావు, ఏఎన్ఎం బేబి రాణి పాల్గొన్నారు.

సిమెంట్‌రోడ్డు పనులు ప్రారంభం

మచిలీపట్నంటౌన్: నగరంలోని పలు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. 7వ డివిజన్ చిలకలపూడిలో రూ. 10.88 లక్షల గడపగడపకు మన ప్రభుత్వం, మునిసిపల్ సాధారణ నిధులతో 73 మీటర్ల మేర సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ షేక్ సలార్‌దాదా, డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, కార్పొరేటర్ రేవతి పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మచిలీపట్నంటౌన్: 12వ డివిజన్‌లోని జనశక్తి నగర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వైఎస్సార్ సీపీ నాయకుడు బందెల థామస్ నోబుల్ మంగళవారం ప్రారంభించారు. కృప కల్వరి మినిస్ట్రీస్ నిర్వాహకుడు పాస్టర్ తులం సతీష్ ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నోబుల్ అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొమ్మిడి శ్రీరాములు, సన్‌షైన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బేతపూడి మనోహర్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

గూడూరు: వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మల్లవోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 17 మంది విద్యార్థులకు మంగళవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. నేత్ర వైద్య నిపుణుడు మహ్మద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా 17 మందికి చూపు సమస్యలు ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. ప్రభుత్వం ద్వారా వారికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.పాండురంగారావు, సూపర్‌వైజర్ బాబూరావు, ఏఎన్ఎం సోవమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు పాటించాలి

చల్లపల్లి: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విద్యుత్ పొదుపు పాటించాలని విద్యుత్ శాఖ ఈఈ సీహెచ్ రాంభొట్లు అన్నారు. మంగళవారం స్థానిక సీఆర్ వికాస కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ బ్యూటీ ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ కార్యక్రమం నిర్వహించారు. ఈఈ మాట్లాడుతూ రైతులు నాణ్యమైన మోటార్లు ఏర్పాటు చేసుకోవాలని, దుకాణాలు, గృహాలకు నాణ్యమైన వైరింగ్, నాణ్యమైన ఏసీలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ అదుపులో ఉంటుందన్నారు. ఏఈఈలు పాండురంగారావు, రవికుమార్, అరవింద్, రైతులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు జై కొడుతున్న ప్రజలు

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

చల్లపల్లి: ఎల్లో మీడియా, విపక్షాలు ఎంతగా ప్రయత్నించినా టీడీపీ బతికేది లేదని, ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే జై కొడుతున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ సచివాలయం-1, గ్రామ సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు, ఆయన తనయుడు సింహాద్రి వికాస్‌బాబు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ప్రయోజనాలు వివరించారు. మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గడపలో విశేష ఆదరణ లభిస్తుంటే, సోమవారం 870 ఇళ్లకు తిరిగితే, ఒక్క ఇంటి వద్ద ఒక మహిళ అన్న మాటలు ఎల్లో మీడియాలో వైరల్ చేసుకోవడం వారి కుటిల ప్రయత్నాలకు నిదర్శనమన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎల్లో మీడియా పత్రికలు, చానళ్లు టీడీపీ కరపత్రాలుగా మారిపోయాయనీ, వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డైరెక్టర్ మేరుగు ఝాన్సీలక్ష్మి, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావ్, నడకుదురు సర్పంచ్ గొరిపర్తి సురేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.

పెడన పోలీస్ స్టేషన్‌కు టీవీ బహూకరణ

పెడన: కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొల్లూరి చిన్నా సుమారు రూ.25 వేలు విలువగల టీవీని ఎస్ఐ వి. రవిచంద్రకుమార్‌కు మంగళవారం అందజేశారు. త్వరలో పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.

వృద్ధుల చట్టాలపై అవగాహన

చిలకలపూడి(మచిలీపట్నం): వృద్ధులకు ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కేవీ రామకృష్ణయ్య అన్నారు. చిలకలపూడిలోని అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి పలు చట్టాలను వివరించారు.